## ఐఐటి జెఇఇ మెయిన్స్ ట్రినిటీలో విద్యార్థుల ప్రభంజనం




వివరాలు మెయిన్ పేజీల్లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| గురువారం | 13 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08 |
|---|---|---|

### ప్రకృతి వ్యవసాయమే

# ఆరోగ్యకరం



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ ఆదర్శ రైతు పాపారావు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సాలూర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా పాపారావు విద్యార్థులకు తన వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయం గురించి సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వల్ల నేల ఏలా సారాన్ని కోల్పోతుందన విషయాలను తెలియచేశారన్నారు. నేలసారాన్ని పెంచడానికి గోకృపామృతం, జీవామృతం, పంచగవ్య వ్యవసాయ పద్ధతులపై విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించారని చెప్పారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో గల దాదాపు 50రకాల మొక్కలను, వారి 20ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పంటలను పరిశీలించామన్నారు.

ప్రజాపక్షం/ఆర్మూర్

వివరాలు మెయిన్ పేజీల్లో...

# పల్లెపోరుకు సిద్ధం...



### పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్ధం




**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పల్లెపోరుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు చేస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికల ప్రక్రియ సజావుగా చేపట్టడానికి సమాయత్తమవుతోంది. సిబ్బంది ఎంపిక, వారికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల గుర్తులు తదితర అంశాలపై అధికారులు కొద్దిరోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులను కేటాయించారు. తెలంగాణలో గ్రామాల సంఖ్య పెరగడంతో బ్యాలెట్ బాక్సుల అవసరం మరింత ఏర్పడింది. అందుకే పక్క రాష్ట్రాల నుంచి బాక్సులు తెప్పించారు. అ లాగే గ్రామాలు, వార్డుల వారీగా కావాల్సిన బ్యాలెట్ పత్రాల అవసరాన్ని అంచనా వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఎం పిక ఇప్పటికే పూర్తయింది. ఇక ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఉపాధ్యాయులతో పాటు ఇతర శాఖల ఉద్యోగులను గుర్తించారు. పలుచోట్ల సిబ్బందికి శిక్షణ కొనసాగుతోంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు కేటాయించే గుర్తులు కూడా సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 545, ఎంపిటిసిలు 307, జడ్పిటిసిలు 31 ఉన్నాయి.

**పంచాయతీ గుర్తులివే...**గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన గుర్తులపై తుది కసరత్తు పూర్తయ్యింది. సర్పంచ్ అభ్యర్తులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులను ఆమోదించినట్టుగా తెలుస్తోంది. దాదాపు ఇవే గుర్తులు ఖరారయ్యే అవకాశముంది.

**సర్పంచ్ గుర్తులు?..**కత్తెర, బ్యాటు,ఉంగరం, పుట్‌బాట్, లేడీపర్సు,టివి రిమోట్, టూత్ పేస్టు, పానా, చెత్త డబ్బా, బ్లాక్ బోర్డు, కొబ్బరితోట, బకెట్, వజ్రం, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, బ్యాటరీ లైట్, క్రికెట్ బ్యాటర్, పడవ, బిస్కెట్, పిల్లన గ్రోవి, చైను, బెలూన్, క్రికెట్ వికెట్లు

**వార్డు సభ్యుల గుర్తులు ..** గౌను, గ్యాస్ స్టవ్, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, విజిల్, కుండ, డిష్ యాంటీనా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీం, గాజుగ్లాసు, పోస్టు డబ్బా, ఎన్వలప్ కవర్, హాకీ స్టిక్, బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కెటిల్ ఉన్నట్లు తెలిసింది.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..** రాష్ట్రంలోని పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల రిజర్వేషన్లే హాట్ టాపిక్‌గా మారాయి. సామాజిక వర్గాల వారీగా ఆశావహులు పోటీకి సిద్ధమయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలించకుంటే స్థానిక ఎన్నికల వైపు గురిపెడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సగం దాకా మహిళా రిజర్వేషన్లు ఉండడంపైనా తర్జన బర్జన పడుతున్నారు. అయితే, రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయా గ్రామాల్లో సామాజిక వర్గాల జనాభాశాతం, మహిళల సంఖ్యతోపాటు గతంలో వరుసగా మూడుసార్లు వచ్చిన రిజర్వేషన్లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్టుగా తెలిసింది. గతంలో వచ్చిన రిజర్వేషన్ ఈసారి మారవచ్చని అంటున్నారు.

## పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకారం

### జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్



వివరాలు మెయిన్ పేజీల్లో...

## విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళా, సైన్స్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులుతయారు చేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం దాగుందని, దాన్ని వెలికి తీయాలన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

## పంట చేలకు మిషన్ భగీరథ నీరు..



వివరాలు మెయిన్ పేజీల్లో...

## ఆర్‌వి టూర్స్ అండ్ ట్రావెల్స్ కార్యాలయం ప్రారంభం

### ఉత్తర తెలంగాణకు విస్తరించడం అభినందనీయం - సింగర్ మధుప్రియ

మెయిన్ పేజీల్లో...

### భక్తజన సంద్రమైన గంగాపూర్

# కన్నుల పండువగా రథోత్సవం

మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర బుధవారం జనసంద్రమైంది. తెల్లవారుజామున భక్తుల రాక ప్రారంభమైంది. తెల్లవారుజామున భక్తుల రాక ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన కమిటి ఆధ్వర్యంలో అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేశారు.సాయంత్రం ఐదున్నర గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో చేర్చి రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరైన గంగాపూర్ వాగుకు ఇరువైపులా చేరి రథోత్సవాన్ని తిలకరించారు.



వివరాలు మెయిన్ పేజీల్లో...

# స్వదేశీ మేళాలో విద్యార్థుల విజయకేతనం



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్ విద్యార్థులు గత కొన్ని రోజుల నుంచి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించబడిన స్వదేశీ మేళాలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్‌లో పాఠశాల అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి కొండ గంగాధర్, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులుతెలిపారు.

# సీనియర్ సిటిజన్లకు బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** 60 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజన్లకు బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరూతు బుధవారం సీనియర్ సిటిజన్ల సంఘం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ ఎస్‌బిఐ ఇన్‌చార్జి మేనేజర్ రాఖీ రాణి ఘోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా పనుల నిమిత్తం బ్యాంకులకు వచ్చిన సీనియర్ సిటిజన్లు లైన్లలో నిలబడలేక చాలా అవస్థలు పడుతున్నారని, ఆర్‌బిఐ ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, కలికోట రమణయ్య పా ల్గొన్నారు.

# నేటి నుండి సమ్మక్క సారక్క జాతర

**ప్రజాపక్షం/నెన్నెల:**మండలంలోని కర్జి జంగల్ ట గ్రామంలోని అటవీ ప్రాంతంలో నేటి నుండి వనదేవతల జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం సమ్మక్క సారక్కలు గద్దెనెక్కి భక్తులకు దర్శనమివ్వనున్నారని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వన దేవతలను ఆశీర్వాదం పొందాలని కోరారు. భక్తులకు జాతరలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# నరనారాయణస్వామిని దర్శించుకున్న జాన్సన్

**ప్రజాపక్షం/ జన్నారం:**జన్నారం మండలం కలమడుగు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ నరనారాయణ స్వామి దేవస్థాన వార్షిక వేడుకల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఖానాపూర్ నియో జకవర్గ ఇంచార్జి భుక్యా జాన్సన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్ల ప్పుడూ ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆయనను ఘన ంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆ ర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# రీ అసెస్మెంట్ ద్వారా కార్పొరేషన్‌కి ఆదాయం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నోటిఫైడ్ ఏరియా అనంతరం మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన రామగుండం అప్పటి పాలకవర్గం రామగుండం ప్రాంతంలో అసెస్మెంట్ ద్వారా వ్యాపార వాణిజ్య సముదాయాలను సరైన పద్ధతిలో కొలతలు తీసి మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం పన్నులు విధించడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడం జరిగిందని ,అనంతరం రామగుండం కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ కార్పొరేషన్ ఆదాయం మాత్రం పెరగడం లేదని ,వచ్చే పాలకవర్గాలు కూడా కార్పొరేషన్ ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలని దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం కార్పొరేషన్ కి తగ్గట్టుగా నూతన మున్సిపల్ చట్టం ప్రకారం విధించాల్సిన పనులను బిల్ కలెక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఫీల్డ్ మీదికి పంపించి రామగుండం కార్పొరేషన్ లో ఉన్న వ్యాపార వాణిజ్య సముదాయాలు అన్నింటిని మరొక్కసారి కొలిచి కార్పొరేషన్ స్థాయిలో విధించాల్సిన పనులను విధించడం ద్వారా కార్పొరేషన్ ఆదాయం పెరుగుతుందని తద్వారా కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు సమకూరే అవకాశాలు ఉంటాయని, రామగుండం శాసనసభ్యులు కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు ఇంచార్జ్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని సూర్య కోరారు. ప్రతి వ్యాపార సముదాయానికి వెళ్లి కమర్షియల్ టాక్స్ విధించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూర్య డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొన్ని కార్పొరేషన్ మున్సిపాలిటీల పరిధిలో మేకల మండి తైబజార్ కిందికి తీసుకురావడం ద్వారా మున్సిపాలిటీలు ఆదాయాన్ని పొందుతున్నాయని కార్పొరేషన్ అధికారులు ఈ తరహా ఆలోచన చేసి కళ్యాణ్ నగర్ తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న మేకల మండిని తైబజార్ కిందికి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాధుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

# దొంగ బాబాకు దేహశుద్ధి

### పోలీసులకు అప్పగింత



**ప్రజాపక్షం/తిమ్మాపూర్ :**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని గ్రామాల్లో హనుమాన్ మాలధారణ వేషంలో ప్రజలను మోసం చేస్తున్నారన్న అనుమానంతో గ్రామస్తులు నకిలీ స్వాములను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని మల్లాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో మంగళవారం ఆంజనేయస్వామి వేషధారణలో నలుగురు నకిలీ స్వాములు మీకు.. మీ పిల్లలకు దోషం ఉందంటూ మహిళలకు మాయమాటలు చెప్పి దోష నివారణకు తాయిత్తులు కడతామని నమ్మబలికి పలువురి వద్ద నగదు, ఫోన్ పే రూపేనా వసూలు చేసుకుని పరారీ అయ్యారు. అదే విధంగా బుధవారం మల్లాపూర్ గ్రామంలో ఇద్దరు దొంగ స్వాములు మాయ మాటలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అనుమానం వచ్చిన గ్రామస్తులు వెంబడించి పట్టుకునే ప్రయత్నంలో ఇద్దరిలో ఒక్కరు పరారీ కాగా ఖమ్మం జిల్లాకు చెందిన పక్కం మల్లేష్ అనే వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేసి ఎల్ఎండి పోలీసులకు అప్పగించగా నిందితుడిని తిమ్మాపూర్ తహసీల్దార్ వద్ద పోలీసులు హాజరుపరిచి బైండోవర్ చేశారు.

# 'పక్షుల సంరక్షణ,పరిరక్షణ'పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పక్షుల సంరక్షణను ప్రోత్సహించేందుకు నిర్మల్‌లోని వేదం గ్లోబల్ స్కూల్‌ను సందర్శించిన సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ నిర్మల్‌లోని వేదం గ్లోబల్ స్కూల్ ను సందర్శించి పక్షుల సంరక్షణ,పరిరక్షణ ప్రాముఖ్యత గురించి ఉద్ఘాటించారు.పక్షి జాతులను,వాటి ఆవాసాలను సంరక్షించడం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు.పక్షి గూళ్ళను ఎలా సిద్ధం చేయాలో ప్రదర్శించారు.పక్షులకు ఆహారం నీరు అందుబాటులో ఉండేలా చూసేందుకు ముఖ్యంగా కఠినమైన వేసవి నెలల్లో అంతరించి పోతున్న పక్షి జాతుల యొక్క క్లిష్టమైన సమస్యను వివరించాడు,వాటిని మరింత హాని నుండి రక్షించడానికి ఇంటి వద్ద పక్షి గూళ్ళను సృష్టించడం పక్షుల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలని పిల్లలను ప్రోత్సహించారు.యువ తరంలో ప్రకృతి పట్ల బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేదం గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్,కె.భూపాల్ అక్రడమిక్ డైరెక్టర్ జి.శ్వేత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### పట్టణ, గ్రామీణ ప్రాంతాల దేవాలయాలలో స్వామి కళ్యాణం
### స్వామిని దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు





**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన జగిత్యాల మండలం అంబారిపేట, తాటిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయలలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దంపతులు, జగిత్యాల జిల్లా మాజీ జెడ్‌పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జగిత్యాల పట్టణ, మండల గ్రామాల ప్రజలు అధికా సంఖ్యలో అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయాలలో అన్నప్రసాద వితరణలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని, అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జగిత్యాల రూరల్ పోలీసు అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోనీ సహకరించినందుకు మరియు వేలసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలిపిన ఆలయ అర్చకులు, దేవాలయ కమిటి సభ్యులు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ, మండల గ్రామాల ప్రజలు, ఆలయ కమిటి సభ్యులు, మహిళలు, భక్తులుపాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరమని ఆదర్శ రైతు పాపారావు అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ ఆదర్శ రైతు పాపారావు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సాలూర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా సాలూరా ఎంఈఓ రాజీ మంజూషా మాట్లాడుతూ.. పీఎం శ్రీ గ్రీన్ స్కూల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా పాపారావు సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించామన్నారు. పాపారావు విద్యార్థులకు తన వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయం గురించి సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వల్ల నేల ఏలా సారాన్ని కోల్పోతుందన విషయాలను తెలియచేశారన్నారు. నేల యొక్క సారాన్ని పెంచడానికి గోకృపామృతం, జీవామృతం, పంచగవ్య వ్యవసాయ పద్దతులపై విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించారని చెప్పారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో గల దాదాపు 50రకాల మొక్కలను, వారి 20ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పంటలను పరిశీలించామన్నారు. మారుతున్న జీవనశైలికి ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరమని ఆదర్శ రైతు పాపారావు విద్యార్థులకు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరా మండల విద్యాశాఖ అధికారిణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజీ మంజూషా, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, విజయలక్ష్మి, లక్ష్మి, విఠల్ కాంబ్లే, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల ఎన్నికలు



**ప్రజాపక్షం/వీణవంక:**వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొట్టె రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మ్యాకల మహిపాల్ రెడ్డిలు కిష్టంపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాదాసు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా కల్లపల్లి అజయ్, కొండపాక గ్రామ అధ్యక్షుడిగా కోడిపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మ్యాడగోని శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్, ఎండి సాహెబ్ హుస్సేన్, టిపిసిసి కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య, గెల్లు శ్రీనివాస్, ఈదునూరి పైడి కుమార్, సిద్దపల్లి మహిపాల్ రెడ్డి, వావిలాల సత్యనారాయణ, సదానందం చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నాయకులు పిన్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాచపల్లి కుమార్, ఎండి సలీం, మెడ్డుల రాజు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అమ్మవారికి పల్లకి, ఉయ్యాల సేవలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి :**మాఘ పౌర్ణమి సంధర్బంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గా భవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆద్వర్యంలో విశేష అమ్మవారికి విశేష హారతి, పూజ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవలతో పాటు సహస్ర దీపారాధన చేశారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మ ణ్, ఆలయ కమిటీ బాద్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితో పాటు భక్తులు పాల్గొన్నా రు.

## ఎల్లమ్మ పట్నాల మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంపెద్దపల్లి పట్టణంలోని శ్రీ. వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశీలించి ఆలయ కమిటీ సభ్యుల ఆలోచన మేరకు, భక్తుల సౌకర్యం కోసం ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని భక్తులు, పట్టణ ప్రజలు పార్టీలకు కతీతంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంటవిజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ ఎంపిటిసి



**ప్రజాపక్షం/రామగిరి :**రామగిరి మండలం నూతన తహసీల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి. సుమన్ ను జల్లారం మాజీ ఎంపిటిసి ఎలువాక ఓదెలుపటేల్ బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట చందనాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పురుషోత్తం రావు, జల్లారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్లెపల్లి స్వామి, చింతల చంద్రయ్య ఉన్నారు.

## నూతన డయాగ్నసిస్ సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:**పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ డయాగ్నొసిస్ సెంటర్ ను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐ యం ఏ సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండాచూస్తాం

### విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలం మల్లన్నపేట సబ్ స్టేషన్లో 3 కెఎం మేరకు కోత 33 కెవి లైన్ ను జిల్లా విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి రాజిరెడ్డి బుధవారం ప్రారంభించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవిలో విద్యుత్ వినియోగదారులకు డిమాండ్ కు దృష్టా ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని తెలిపారు.దీని విలువ సుమారు 27,36, 124/ ఈ లైన్ వల్ల గుల్లకోట సబ్ స్టేషన్ నుండి మల్లన్నపేట సబ్ స్టేషన్ కి నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వవ చ్చు. ఇక్కడి రైతులకు చాల ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిఇ వరుణ్ కుమార్,ఎఇ రాకేష్ కుమార్, ఎస్ ఎల్ ఐ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తోట ఆగయ్య వ్యాఖ్యలను ఖండించిన సాగరం



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంగళవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ 50 సంవ త్సరాలు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అడ్డమైన హామీలు ఇచ్చి అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలని అన్నారు బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు నిరుద్యోగులను పెంచిందని ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేసిందని ఒక్కరికి రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని డీఎస్సీ పెట్టలేదని బిఆర్ఎస్ పార్టీ ఒక అసమర్ధత పాలనని చేసిందని సొంత జెలసాల కోసం తెలంగాణ నుండి ఢిల్లీ దాకా లిక్కర్ దందాలో మునిగినారని లిక్కర్ దందా మీద ఉన్న సోయి ప్రజల మీద లేదని ఒక సంవత్సరం లోపటనే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఫ్రీ బస్సు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,జాగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం 50వేల ఉద్యోగాలు ఇవ్వడం ఇవి కనిపిస్తలేవా ఒక సంవత్సరం లోపటనే ఇన్ని పనులు చేస్తే ఇంకా నాలుగు సంవత్సరాలు పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటదని వారికి భయం పుచ్చుకున్నది అందుకే ఉనికి కోసం మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు నాగుల రాము గౌడ్, బిసి సెల్ కాన్సెన్స్ నాయకులు అంబటి చందు టౌన్ కార్యదర్శి దాడి మల్లేశం మైనార్టీ అధ్యక్షులు అక్రమ్ సిరిసిల్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాజా బాయ్ అన్వర్ హైమద్ భాషా రాజయ్య రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాలను పరిశీలించిన ఇఒ



**ప్రజా పక్షం/వేములవాడ :** మహాశివ రాత్రి జాతర పర్వదినం సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాల్లో పలు ప్రాంతాలను పరిశీలించారు. కోడెల క్యూ లైన్, ఉచిత టిఫిన్, ఉచిత భోజనం, ప్రసారం లడ్డూ కౌంటర్, సులభ్ కాంప్లెక్స్, పార్కింగ్ స్థలంలో చలువ పందిళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సామాన్య భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు సమకూర్చే దిశగా గతంలో జరిగిన ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని కూడా దృష్టిలోకి తీసుకొని సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహా శివరాత్రి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు ఈవో పేర్కొన్నారు. ఈనెల 25వ నుంచి 27వ వరకు వేములవాడ రాజన్న సన్నిధిలో అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర జరుగుతుందని అన్నారు. ఈవో వినోద్ రెడ్డి వెంట ఇఇ రాజేష్, డిఇలు రఘునందన్ మైపాల్ రెడ్డి, ఎఇలు రామ కిషన్ రావు, లక్ష్మణరావు, ఎఇఒ శ్రావణ్ పర్యవేక్షకులు వరి నర్సయ్య, సంజీవరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణకు ఓటు

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**చట్టసభల్లో ప్రశ్నించే గొంతుక, బిసి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణకు తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని హుస్నాబాద్ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి ప్రసన్న హరికృష్ణ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసేందుకు తన ప్రభుత్వ ఉద్యోగాన్ని రాజీనామా చేసి బరిలో ఉన్నార న్నారు. ఉన్నత విద్యావంతుడిగా బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రసన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 7 శాతం మాత్రమే నిధులు కేటాయించడం జరుగుతోందని,



రాష్ట్రంలో విద్యాలయాలు బాగుపడాలంటే బడ్జెట్‌లో పదిహేను శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్‌రంగాలలో ఉద్యోగుల భద్రత, ఆరోగ్య భద్రత మెరుగు పడాలంటే ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వడ్డెపల్లి మల్లేశం, కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య, బిసినాయకులు తాళ్లపల్లి వెంకటేష్, హుస్నాబాద్ బిసి సంఘం పట్టణ అధ్యక్షుడు కన్నోజు చొక్కాచారి, హుస్నాబాద్ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు పూదరి రవీందర్ గౌడ్,అజీమ్ తదితరులున్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/బోధన్:**ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మేడపాటి ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య మాట్లాడుత.. గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు జీతాలు, పీఆర్సీ, డీఏ లు , రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి హక్కులను కాలరాశాయన్నారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ ఇవ్వకపోగా, పార్ట్ టైమ్ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ ఇవ్వకుండా పబ్బం గడిపిందని, కేజీబీవీ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు.

## ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్‌ను కలిసిన ఆర్‌టిఎ మెంబర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆర్‌టిఎ మెంబర్ రాజ నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సన్మానించినట్లు తెలిపారు. మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూఆర్‌టిఎ సేవలు ప్రజలకు అందేలా చూడాలని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మాజీ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం పాల్గొన్నారు.

## సుంకేట్‌లో అదృశ్యమైన మహిళ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ అదృశ్యమైంది. సుంకేట్ గ్రామానికి చెందిన గుమ్మిర్యాల లత(55) ఈ నెల 11వ తేదిన ఉదయం 8గంటలకు ఇంట్లో నుంచి వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద, ఇతర చోట్ల వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె కుమారుడు సంపత్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంపత్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.విక్రమ్ తెలిపారు.

## జాన్కంపేట్ సొసైటీలో చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ఎడపల్లి :**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ సోసైటీలో గతంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ రావడంతో వారికి కొత్త రుణాల చెక్కులను బుధవారం సోసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ అందచేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. సోసైటీ నుంచి తిరిగి 19మంది రైతులకు రూ.6,88,500లు, అలాగే ఆరుమంది కొత్త రైతులకు రూ. 4 ,64,500ల కొత్త రుణాల చెక్కులను రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ రుణాలను రైతులు వ్యవసాయ పంటలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగించుకొని, లాభాలను గడించాలని నరేందర్ సూచించారు. అదేవిధంగా తీసుకున్న పంట రుణాలను ప్రతి సంవత్సరం సమాయానికి వడ్డీ చెల్లించి సోసైటీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రుణాలను మంజూరు చేసిన నిజామాబాద్ డిసిసిబిఛైర్మన్ కుంట రమేష్ రెడ్డి, సిఇఒ, నవీపేట్ బ్యాంక్ మేనేజర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్లు, రైతులు, సిఇఒఆర్.గంగారెడ్డి, సోసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌టిసెల్ నాయకులు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్‌టిసెల్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్ బోకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రూరల్ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న మ ఆ నాయకుడు నిండు నూరేళ్ల ఆయురోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటున్నారు. భూపతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రూరల్‌ను ఎంతో అభివృద్ధి చేశారని, ముఖ్యంగా ఎస్‌టిలకు ప్రాధాన్యత కల్పించారన్నారు.

## జెసిఐ నూతన కార్యవర్గం ఎన్నిక




ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి: జెసిఐఇందూర్ 25 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని జెసిఐ ఇండియా 12వ జోన్ అధ్యక్షులు చతుర్వేది అన్నారు. మంగళవారం రాత్రిజెసిఐ ఇందూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని సందీప్ గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. 2025 సంవత్సరానికి గాను జెసిఐ ఇందూర్ నూతన అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా పెందోటి గౌతమి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. జెసిఐ ఇందూర్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని రజతోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ పూర్వ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి జెసిఐ ఇండియా 12 వ జోన్ అధ్యక్షులు వి.చతుర్వేది ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జెసిఐ ఇందూర్ 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. జెసిఐని ముందుకు తీసుకెళుతున్న పూర్వ అధ్యక్షులను, సభ్యులను ఆయన అభినందించారు. జెసిఐ సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరసింగ్, కిరణ్, దిలీప్, విజయానంద్, శ్రీనివాస్, గోవర్ధన్, చంద్రశేఖర్, కిషోర్, పూర్ణచందర్, శ్రీహరి యాదేష్, మనోజ్, గంగాదాస్, లావణ్య పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ప్రారంభమైన మినీ మేడారం జాతర



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు పంప్ హౌజ్ సమీపంలో మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. ఈనెల 15వ తేదీ వరకు ఈ జాతర నిర్వహించనున్నారు. ఉదయం సమ్మక్క సారమల్మ గద్దెల వద్ద జాతర నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అధ్యక్షలు తుమ్మ రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం నుండే కాకుండా సిర్పూర్ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల నుండి భక్తుల తరలి వచ్చి అమ్మవార్లకు బంగారం, వస్త్రాలు, వడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోజోజు శ్రీనివాస్, సిపి రాజ్‌కుమార్, పిరిసింగుల శ్రీనివాస్, రాజయ్య, కోట శంకర్, దొంతమల్ల వెంకటేష్,శంకర్ యాదవ్, పూజారులు స్వరూప, మహేష్ పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి



**ప్రజాపక్షం/ వాంకిడి:** భారతీయ బౌద్ధ మహా సభ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాంకిడి కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ) ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ నిరుపేద కుటుంబంలో జన్మించి నీతి నియమాలు, దైవభక్తితో పాటు సమాజంలో అంటరానితనాన్ని దూరం చేయడానికి నిరంతరం కృషి చేశారని, అదే విధంగా అణగారిన కులాలకు విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పారని అన్నారు. అంతకు ముందు బుద్ధవందనంతో కార్యక్రమాన్ని ప్రారంభించి శరణతాయ్‌తో ముగించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, సమతా సైనిక దళ్ జిల్లా ఇంచార్జ్ దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు జయరాం ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, అంబేద్కర్ సంఘం ఉపాధ్యాక్షులు దుర్గం హంసరాజ్ బౌద్ధ సమాజ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, సమతా భారతి ఐక్యవేదిక నాయకులు డోంగ్రి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం పెంటు, రోషన్, అరుణ్, ప్రతాప్, రమేష్, మనోజ్, దుర్గం శ్రీనివాస్, బలవంత్, దుర్గం చింటూ, శ్రీధర్, శ్రీకాంత్, కిరణ్, దుర్గం ప్రశాంత్, దివాజి,ప్రదీప్, బాబురావు, శ్యామ్‌రావు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు బాధ్యత

### ... ఎస్ఐ మేకల సంతోష్



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**సమాజంలోని ప్రజల శాంతి భద్రతల పరిరక్షణనే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఆ దిశగా యంత్రాంగం విధులను నిర్వర్తిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఐ మేకల సంతోష్ అన్నారు. బుధవారం ఏరియాలోని బస్టాండ్, ఇతర ప్రాంతాలలో బ్లూ కోల్ట్ సిబ్బందితో కలిసి ఫింగర్ ప్రింట్ ద్వారా తనిఖీలను చేపట్టారు. సాయంత్రం, రాత్రి వేళలో రద్దీగా ఉండే ప్రాంతాలలో ఫింగర్ ప్రింట్ ద్వారా తనిఖీలు చేయడం ద్వారా నేరాలను అరికట్టే అవకాశం ఉందని అన్నారు. దొంగతనాలను, ఇతర నేరాలను అరికట్టేందుకు ఏరియాలలో నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ సమయాలలో అనుమానంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫలితంగా నేరాలు అదుపులోకి వస్తాయని అన్నారు. అలాగే అన్ని వార్డులలోని ప్రజలు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నేరాలను అరికట్టడంతో పాటు, సంబంధిత నేరాలను కనిపెట్టేందుకు అవి దోహదపడతాయని తెలిపారు.

# కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు...

### కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు.. రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ



**ప్రజా పక్షం/వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం చెక్కపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహా రావు హాజరై మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, గడిచిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఇచ్చే రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ బలాన్ని బలగాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోసుకుల రవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హనుమాన్లు, తాజా మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించాలి




**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** రోగులకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని పోత్సహించాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 1104 యూనియన్ ప్లాటినం వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజానికి సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు విలాస్ కుమార్, కార్యదర్శి పి. వెంకటేష్, డివిజన్ ఇంజనీర్ జీవరత్నం, అకౌంట్స్ ఆఫీసర్ తుకారాం, వైద్య సిబ్బంది, యూనియన్ నాయకులు రమేష్, మహేందర్, రాంరెడ్డి, మురళీ, రమేష్, సురేందర్ రాజ్, కుమార్, రాజేందర్, సుధాకర్, రాజేశం, శ్యామ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## లాయక్ పాషాను సన్మానిస్తున్న రజక సంఘం రాష్ట్ర కన్వీనర్



**ప్రజా పక్షం/వేములవాడ టౌన్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పశకు బుధవారం ఘన సన్మానం జరిగింది. రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ మైలారం రాము లాయక్ పాషాను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే జరిగిన టియుడబ్ల్యూజే ఎన్నికలలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. ఆయన వెంట పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు అక్రం పాషా, కాంగ్రెస్ నాయకులు రాహిల్ పాల్గొన్నారు. సన్మాన గ్రహీత కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మీ నరసింహుడి కళ్యాణోత్సవం



**ప్రజాపక్షం/మల్లాపూర్:**మల్లాపూర్ మండలం వెంకటారావుపేట పాత దామరాజుపల్లి గొర్రెపలిల గ్రామాలలో లక్ష్మి నరసింహుడి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు వెంకట్రావుపేట గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించి ఆలయ ఆవరణలో వేద పండితులు వెంకట మాధవాచార్యులు కరములచే వేద మంత్రోచ్చరణల మధ్య కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కాగా ఈ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, బిజెపి పార్టీ నాయకురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**ప్రజాక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల గ్రామంలోని నల్లగుట్టపై ఉన్న శ్రీ నల్లగుట్ట నరసింహ స్వామి కల్యాణోత్సవంలో భాగంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఘట్టమైన స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. రథంపై లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేశారు. అంతకు ముందు ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల విజయ్ ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువ జాము నుండే స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. సుమారుగా ఇరవై వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి అర్చన టికెట్లు కొబ్బరి కాయల టికెట్ల ద్వారా ఆదాయం వస్తుందని ఆలయ నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ ధర్మకర్తలు గ్రామప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు

## వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేయాలి..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అదృశ్యం కావడంపై అనుమానాలు ఉన్నాయంటూ బుధవారం సారంగాపూర్ బీజేపీ నాయకులు రోడ్డుపై సారంగాపూర్ మహారాష్ట్ర రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు.పాఠశాల నుంచి విద్యార్థి అదృశ్యమై 10 రోజులు కావస్తున్నా పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.ఓ ముస్లిం వ్యక్తి బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేశాడని ఆరోపించారు.అతడిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటలక్ష్మి నరసింహా స్వామిద్వితీయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో వెలిసిన శ్రీ వెంకలక్ష్మి నరసింహస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం,బుధవారం వైభవంగా జరిగింది.రెండు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పవిత్ర ఉత్తర వాహిని గోదావరి జలాలతో అభిషేక అర్యనలు చేసి,మహిళలచే కుంకుమర్చన,పంచసూక్త హోమ ం, సుదర్శన హోమం,శాంతి కళ్యా ణం,వేద పండితులు వేద మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.దూర ప్రాంతాల నుండి భక్తులు తరలి రావడంతో ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌక ర్య ం కలాగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చే శా రు. భక్తులుప్రత్యేకపూజలుచెల్లించుకొన్నా రు. ఆలయకమిటీసభ్యులుతగిన ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులు విద్యతోపాటు దేశభక్తిని అలవరుచుకోవాలి...



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:** విద్యార్థులు విద్యతోపాటు దేశభక్తిని అలవరుచుకోవాలని విద్యార్థులుగా మహనీయుల జయంతి, వర్ధంతులు నిర్వహించడానికే పరిమితం కాకుండా మహనీయులు చూపిన బాటలోవారి ఆశయ, ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కునరాలు, ఇనుప కండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువతగా ఎదగాలని డాక్టర్ వినయ్ ధన్‌పాల్ అన్నారు. బుధవారం స్థానిక ఏబివిపి కార్యాలయంలో అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద, నేతాసుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, శారీరక, మానసిక దృఢత్వం కోసం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా భారత ప్రభుత్వం ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేస్తే స్వాతంత్ర్యం వచ్చాక జాతీయవాదం కోసం, ఈ దేశం కోసం ప్రాణత్యాగంచేసిన ఘనత ఏబివిపికి దక్కుతుందన్నారు. అలాంటి మహనీయులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాడు కాశ్మీర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకానికి అవమానం జరిగితే దేశ నలుమూలల నుండి లక్షలాది మంది ఏబివిపి కార్యకర్తలు ప్రాణాలకు తెగించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సంఘటనను గుర్తుచేశారు. ప్రపంచ దేశాలకు జ్ఞాన భిక్ష పెట్టిన భారత్, సకల సంపదలతో, వజ్ర వైఢుర్యాలు, ఖనిజ సంపద కలిగిన భారత్, దేశ పునర్వైభవాన్ని తిరిగి తీసుకురావాలనే సంకల్పంతో వ్యక్తి నిర్మాణం, జాతి పునర్నిర్మాణం లక్ష్యంగా ఏబివిపి పనిచేస్తుందన్నారు. జాతీయవాదం కోసం నరహంతక నక్సలైట్ల చేతిలో చనిపోయిన వారిలోమెట్‌పల్లి మధుసూదన్ అన్న, జగిత్యాల రామ్ అన్న, గోపన్న, జితేందర్ రెడ్డి లాంటి వీరులు ఎందరో భారతమాత ఒడిలో ఒరిగారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి లవణ్, ఇందూరు ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్‌సంఘటన మంత్రి రాజ్ సాగర్, విభాగ్ కన్వీనర్ శశి తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో 'కాకతీయకు'బెస్ట్ పర్సంటైల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కాకతీయ విద్యాసంస్థలలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదివి ఎలాంటి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోకుండా ఇంటర్‌తోనే ప్రయత్నంలో అత్యుత్తమ పర్సంటైజ్ సాధించడం అభినందనీయమని కాకతీయ విద్యాసంస్థల చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం వెలువడిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైజ్ సాధించటంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ విద్యాసంస్థలు ఇంటర్ చదువుతూ ఏడుగురు విద్యార్థులు సంకీర్త్ 98.83, వేద అక్షర్ 97.16, ఎండి అనాస్ అలీ 95.03, నికేతన్ 94.23, మేఘన 93.65, నయన్ 93.68 ముద్దస్సేర్ 91.08 పర్సంటైల్ సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నప్పుడే తొలి ప్రయత్నంలోనే 2025 జెఈఈ మెయిన్స్‌లో మంచి పర్సంటైల్ సాధించడమంటే గొప్ప విషయమని, అందుకు మా అధ్యాపక బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని అభినందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి లాంగ్‌టర్మ్ కోచింగ్ లేకున్నప్పటికీ ఇలాంటి ర్యాంక్‌కు సాధ్యమయ్యాయంటే కాకతీయ యాజమాన్యం విద్యార్థులపై తీసుకున్న చొరవ విద్యపై ఉన్న ఆసక్తి కారణమన్నారు. ఈ విద్యార్థులు వేరే బ్రాంచ్‌లో వేరే జిల్లాలో వేరే రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులు కారని కాకతీయలో చదువుతున్న విద్యార్థులని గుర్తు చేశారు.

## ఆపదమిత్ర వాలంటీర్లకు కొనసాగుతున్న శిక్షణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**విపత్తులు సంభవించిన సమయాల్లో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు వివిధ అంశాలలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. సుశిక్షితులైన ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులతో పాటు మాస్టర్ ట్రేనర్స్ ద్వారా విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణనందిస్తుండగా వారు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద రఘునాథ చెరువులో బుధవారం వరదలు, నీటి ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఆపదమిత్రలకు ప్రయోగాత్మక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెస్క్యూ బోట్‌ను ఎలా ఆపరేట్ చేయాలి, రెస్క్యూ రోప్, రెస్క్యూట్ ట్యూబ్, రెస్క్యూ గార్డ్, ఫ్లోటర్ తదితర వాటిని ఎలా వినియోగించాలనే అంశాలను హైదరాబాద్‌లోని మణికొండకు చెందిన నోబుల్ లైఫ్ సేవింగ్ సొసైటీకి చెందిన మాస్టర్ ట్రేనర్ మహేష్, వినోద్, అనిత పటేల్‌లు స్వయంగా చేసి చూయిస్తూ ఆపదమిత్ర కార్యకర్తలతో చేయించారు. అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన సేవలు తదితర అంశాలపై మూడు దశల్లో 22 రోజుల పాటు ఆపద మిత్రులకు శిక్షణ నందించటం జరుగుతోందన్నారు.

శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి పది వేల విలువ చేసే విపత్తు సహాయ పరికరాలు అందించటంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తామన్నారు. ఈనెల 22 వరకు శిక్షణ అందించటం జరుగుతుందన్నారు. కలెక్టరేట్‌లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్‌రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## అర్చకుడిపై దాడిని ఖండించిన కొండగట్టు ఆలయ వైదిక బృందం



**ప్రజాపక్షం/మల్యాల:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తు జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అర్చక బృందం దాడిని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామరాజ్యం స్థాపకులు ఎవరు వెళ్లి రంగరాజన్ పై దాడి చేయడం చాలా హేయమైన చర్య అని రంగరాజన్ తండ్రీ అయిన సౌందర్యరాజన్ కొండగట్టు దేవస్థానానికి అవినాభావ సంబంధం ఉన్నదని, ఆలయంలో పనిచేసే అర్చకులు భగవంతున్ని నమ్ముకుని నిరంతరం సేవ చేస్తున్నారని , రంగరాజన్ ఎప్పడినుండో రామరాజ్య స్థాపనకు పాటుపడుతున్నారని ఎవరో కొత్తగా వచ్చి బలవంతంగా చేయవలసిన అవసరం లేదని తెలిపారు. ఆలయ వైదిక బృందం తరపున రంగరాజన్ కి పూర్తి స్థాయి మద్దతును ప్రకటిస్తున్నామని వారు తెలిపారు. రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కపింధర్, చిరంజీవి, ఆలయ అర్చకులు బృందం పాల్గొన్నారు

## రూరల్ నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నేత



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రూరల్ నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నేత భూపతిరెడ్డి అని జిల్లా రూరల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నరేష్ అన్నారు. బుధవారం రూరల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉమ్మాజి నరేష్, ఎన్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు వేణురాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్ ఠాకూర్, సాయి రమణరెడ్డి, శివింగం, సురేష్, నవీన్, బబ్లు, ప్రసన్నకుమార్, రేవంత్, నిఖిల్, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

## స్వామి వార్లను దర్శించుకున్న ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలో పలు ఆలయాలలో శ్రీలక్ష్మి నరసింహస్వామి, శ్రీ వెంకేశ్వర స్వామి ఆలయాల్లో కళ్యాణం, రథోత్సవాల కార్యక్రమాలకి పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి విచ్చేసి స్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు

## మహా కుంభమేళాలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**ప్రయాగరాజ్ మహా కుంభమేళాకి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్ కుంభామేళ వెళ్లారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభ మేళాలో నది సంగమంలో పుణ్య స్నానం ఆచరించి అనంతరం కాశీ విశ్వ నాథ్ ఆలయంలో కాశీ విశ్వనాథున్ని దర్శించుకోవడం జరిగింది.

## పట్టుభద్రుల సమస్యల పరిష్కారానికై కృషి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మెదక్,నిజామాబాద్,అదిలాబాద్,కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపూర్ పట్టణంలో టీపియుఎస్ నుండి బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య ని గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు.వివిధ,కళాశాలలు,పాఠశాలలు తిరిగి ఉపాధ్యాయులను కోరడం జరిగింది.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ మల్కా కొమురయ్య ఉన్నత విద్యావంతుడు,సమాజ శ్రేయస్సుడు,ఉపాధ్యాయ సమస్యలు తెలిసినవాడు కాబట్టి గెలిపించుకుంటే శాసనమండలిలో సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నింస్తాడు అన్నాడు కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం 12 లక్షల వరకు టాక్స్ మినహాయించి ఉద్యోగులలో నూతన ఉత్సాహం నింపి చరిత్ర సృష్టించారు అన్నారు.అందుకే బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపిద్దాం అన్నారు .ఈ కార్యక్రమంలో దయాకర్,శేఖర్ ,ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

పనులను పర్యవేక్షిస్తున్న ఇఒ అన్వర్ అలీ..



**ప్రజాపక్షం/ముధోల్ :**మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా జరుగుతున్నాయి.జిల్లా కలెక్టర్ ఆదేశాలకనుగుణంగా పారిశుద్ధ్య పనులలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు.అదేవిధంగా చెత్తచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి చెత్త వాహనంలో తరలిస్తున్నారు.ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ కోరారు.చెత్తను మురుగు కాలువల్లో వేయొద్దని సూచించారు.పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరగుతుందన్నారు.

### ఒకచోట ఖేధం..మరోచోట ఆమోదం..

## సిమెంట్ రోడ్డులా నిర్మాణం తీరు ఇలా...

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ పట్టణంలో వేసే సిమెంటు రోడ్ల నిర్మాణం అస్తవ్యస్తం ఉంది అని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.10వ వార్డ్‌లో రోడ్డు నిర్మాణం వేసే దగ్గర ఒక్కోచోట 13 ఫీట్లు,మరోచోట 15 ఫీట్లు,25 పీట్లు వెడల్పు వేయడం ఏంటి అని ఆదే విధంగా ఎత్తులో కూడా ఒక చోట 9 ఇంచులు,మరోచోట 6 ఇంచులు,5ఇంచులు ఉండటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్ వేయడం నీ అడ్డుకున్నారు.రోడ్డు వేయడం పై ఏఈ,డిఇ,మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో అధికారులు తత్కాలికంగా రోడ్డు నిర్మాణ పనులను నిలిపి వేశారని అన్నారు.కాలని వాసులు మాట్లాడుతూ రోడ్డు వేసే మార్గం లో ఇలాంటి ఎచ్చు తగ్గులు ఏంటని అంటున్నారు.మాకు కూడా 15 ఫీట్లు రోడ్డు వేయాలని లేకుంటే అన్ని రోడ్ పనులను అడ్డుకుంటామని హెచ్చరించిన కాలని వాసులు,దీనికి వివరణగా ఏ ఈ శ్రీనావాస్ మాట్లాడుతూ



రోడ్డు పరిస్థితులను బట్టి ఒకచోట కొంచెం ఎక్కువ మరోచోట కొంచెం తక్కువ వేయడం జరిగింది అని మాకు ఎవరిపై ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు తెలిపారు.ఈ పనులను ఆడుకోవడం లో కాలని వాసులు కత్తి శేఖర్, శ్రీకాంత్,హన్పండ్లు,తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం...

జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్..

అట్టహాసంగా అండర్ 16 కబడ్డీ పోటీలు ప్రారంభం...

**ప్రజాపక్షం/కుంటాల :**ప్రాథమిక దశ నుండే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసికోల్లాసం పెరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్ అన్నారు.బుధవారం కుంటాల మండల కేంద్రంలోని విజయ సాయి స్కూల్లో అండర్ 16 సబ్ జూనియర్ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై భాస్కరాచారి మాట్లాడుతూ..ప్రభుత్వం క్రీడ కారులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు.పలువురు విద్యార్థులకు టాలెంట్ ప్రశ్నలు అడగగా విజేతలుగా నిలచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను ఎస్సై భాస్కరాచారి అందజేశారు



.జిల్లా నలుమూలల నుండి కబడ్డీ పోటీలకు వచ్చిన విద్యార్థులతో పాఠశాల ప్రాంగణం కిటకిటలాడింది.జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే అవకాశం దక్కుతుందని ఈవెంట్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమలత,పాఠశాల ప్రిన్సిపాల్ పంగెర స్వప్న, స్థానిక నాయకులు జి.వి.రమణరావు,,వె ంకటే ష్,క్రీడాకారులు,క్రీడ ఉపాధ్యాయులు,విద్యార్థులు పా ల్గొన్నారు.

## ప్రభుత్వంపై కవిత విమర్శలు చేయడం హాస్యాస్పదం..

మహిళల గురించి మాట్లాడే హక్కు నీకు లేదు..

నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సి.హెచ్ భవాని..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**కాంగ్రెస్ ప్రభుత్వజాపక్షంహామీలను ఒక ఏడాదిలోపే 90 శాతం నెరవేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిధని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సిహెచ్ భవాని అన్నారు.మంగళవారం అమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో మహిళలకు ఇచ్చినట్లుగానే ఉచిత బస్ ప్రయాణం నెరవేర్చడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు,ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు ఉచితంగా వైద్య సదుపాయం అందించడం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,గృహ జ్యోతి పథకం కింద నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించడం రైతు రుణమాఫీ,రైతు భరోసా,మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి కెసిఆర్ కేటీఆర్ కవిత హరీష్ రావు లు భయాందోళనకు గురవుతున్నారని భవాని అన్నారు.

## ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై శిక్షణ..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ మండలంలోని ఎల్లారెడ్డిపేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో ఇఫ్కో వారి సహకారంతో ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇఫ్కో యస్.వో బాల వికాస్ రెడ్డి మాట్లాడుతూ నానో యూరియా ప్లస్,నానో డీఏపి, సాగరిక గోల్డ్,డ్రోన్ స్ప్రేయర్,జీవన ఎరువుల గురించి వివరించడం జరిగింది.నానో యూరియా ప్లస్ నత్రజని అందించే ఎరువు,మొక్కలలో పచ్చదనం చురుకైన పెరుగుదల,పంటల అభివృద్ధికి దోహదపడుతుంది.యూరియాను ఎక్కువగా వాడడం వల్ల పంటలు పురుగు,తెగుళ్లకు ఎక్కువగా లోనవుతాయి,పంట పరిపక్వత ఆలస్యమైతుంది.ఇతర పోషకాల లోపం కారణంగా పంట పడిపోవటం జరుగుతుంది.పర్యావరణానికి అనుకూలమైనది ఎటువంటి కాలుష్యం,హానీ కలిగించకుండా ఉత్పత్తి చేసినది ఈ నానో యూరియా 500 ఎంఎల్ పిచికారి చేసుకో




వాలని అదే విధంగా నానో డీఏపి అనేది అన్ని పంటలకు వాడవచ్చునీ,నానో డీఏపిలో నత్రజని 8 శాతం భాస్వరం,16 శాతం కలిగి ఉంటుంది.పర్యావరణానికి హాని కలిగించకుండా పంటల పోషక అవసరాలను తీరుస్తుందని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో డ్రీమ్ సంస్థకో ఆర్డినేటర్ చిన్నయ్య,ఇఫ్కో ఫీల్డ్ అధికారి సాగర్, గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జమాతే ఇస్లామి జిల్లా పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జమాతే ఇస్లామి జిల్లా పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ఫార్చ్యూన్ హాస్పిటల్, కరీంనగర్ తో కలిసి పెద్దపల్లి పట్టణంలోని ఫారం కాంప్లెక్స్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు నిర్వహిస్తున్నామని, ఇందులో కరీంనగర్ కు చెందిన ప్రముఖ వైద్యుల ఆధ్వర్యం లో హృదయ సంబంధిత చికిత్స, సాధారణ ఆరోగ్య సమస్యలు, ఎముకలు & కీళ్ల సమస్యలు,ఉచిత కంటి శస్త్ర చికిత్స,పళ్లు & నోటి సంబంధిత చికిత్స, శిశువుల & పిల్లల ఆరోగ్య సేవలు,మహిళల ఆరోగ్య సేవలు మరియు ఉచిత ECG & 2D ECHO, షుగర్ టెస్ట్, చేసిన తర్వాత ఉచిత మందులు పంపిణీ చేస్తామని, కంటి జబ్బులు ఉన్నవారికి శస్త్ర చికిత్సలు కూడా చేస్తామని ఈ అవకాశాన్ని కుల మతాలకతీతంగా పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9849607860 నెంబర్ కు కాల్ చేసి వివరాల నమోదు చేసుకోవాలని తెలిపారు.

## లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు గతవారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య యజ్ఞ యాగాదులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ నరసింహస్వామి వారి మూర్తులను రథంపై ఉంచి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేశారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు భజన పోటీలు కొనసాగాయి. భజన పోటీల్లో గెలుపొందిన వారికి శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందచేశారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన దుకాణ సముదాయాలు కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బోధన్ ఫస్ట్ క్లాస్ జడ్జి సాయిశివ స్వామి వారి దర్శనానికి విచ్చేయగా ఆలయ సిబ్బంది సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద సంజీవ్, మాజీ ఉప సర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ సర్పంచ్ దశరథ్, ఆలయ మాజీ ఛైర్మన్‌లు విజయ్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు రాధ కిషన్ గౌడ్, కిషోర్, శేఖర్ రాజు, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

**నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు...**

గతవారం రోజుల నుంచి కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనున్నాయి. చివరి రోజు స్వామి వారికి చక్ర స్నానం(చక్రతీర్థం) నిర్వహిస్తారు. ఈ మేరకు కొనసాగే జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఇబ్బంది తెలిపారు. సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.



## వనదేవతలకు బోనాల సమర్పణ..

**ప్రజాపక్షం/ముధోల్** :ముధోల్ మండలంలోని ఎడబిడ్ తండా గ్రామంలో బుధవారం నుండి సమ్మక్కసారలమ్మ జాతర ప్రారంభమైంది.జాతర మొదటి రోజున వనదేవతలకు ఒడి బియ్యం బోనాలు సమర్పించారు.అమ్మవార్లకు బోనాలు సమర్పించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.వనదేవతలు కోరిన కోరికలు తీరుస్తానని భక్తుల ప్రగాఢ నమ్మకం.వనదేవతలను దర్శించుకోవడానికి భక్తులు ఎన్నో నియమ నిబంధనలు పాటిస్తారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ వ్యవస్థాపకులు రేణుకమ్మ అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్‌నాథ్,రాథోడ్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర కు ప్రారంభమైన ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ముధోల్** :మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో జరిగే మల్లన్న జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం చల్లని అంబళ్ళను భక్తులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మండలంలోని ఆయా గ్రామల నుండి భక్తులు కాలినడకతో చల్లని అంబళ్ళు నెత్తిపైన తీసుకవచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో భక్తులు సత్యనారాయణ పూజలు చేశారు.అదేవిధంగా జాతర ప్రారంభమైన మొదటి రోజు మంగళవారం రాత్రి దేవుని కళ్యాణ మహోత్సవం ను వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.మల్లన్న దేవుని కళ్యాణం తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తరలివచ్చారు.నిర్వాహకులు గ్రామస్తులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ జాతర నాలుగు రోజుల పాటు కొనసాగనున్నది.ఈ కార్యక్రమంలో పండితులు వైభవ్,బసవ రాజు,పూజారులు గొల్ల ఆశన్న,అశోక్,ఆలయ నిర్వాహకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలం కోపర్తి క్యాంప్ గ్రామంలోని శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఆలయ అర్చకులు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల ప్రజా పరిషత్ ఎన్నికల ముసాయిదా

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లాలో ద్వాదశ మండలంగా పురుడు పోసుకున్న ఎండపల్లి మండలానికి 8 మండల ప్రాదేశిక నియోజకవర్గలతో మండల ప్రజా పరిషత్‌కు ప్రభుత్వం తుది ముసాయిదాను వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారి కొనసాగింపు లేఖ సంఖ్య ఎఫ్/39/2025 ఫిబ్రవరి 3న జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మండల ప్రజా పరిషత్ వ్యవసాపన్థకు ప్రతిరుపం దిద్దింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు అవగాహన ఒప్పంద పత్రం నెంబర్ 877ను పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖల ఉపశమనం (ఎన్నికలు) డిసెంబర్ 3, 1994 ప్రకారం అనుబంధంలో పొందుపరిచిన దానిని అనుసరించి ఎండపల్లి మండల ప్రజా పరిషత్ ఏర్పాటుకు జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో నోటీస్ తెరిచి ఉంచడం జరిగింది, పై నియమ నిబంధనలకు లోబడి ఎండపల్లి నూతన మండలానికి మండల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులతో నూతన పాలకమండలి నూతన పారిపాలనతో నూతన అధ్యాయనానికి శ్రీకారం చుట్టనుంది. మండలంలో 28,855 జనాభా, 24011 ఓటర్లకు గాను 8 మండల ప్రాదేశిక నియోజకవర్గాలు, 27 పోలింగ్ బూత్‌లు, 15 గ్రామ పంచాయితీలు, 138 వార్డులు, 13 రెవెన్యూ గ్రామాలున్నాయి. అంబారీపేట మండల ప్రాదేశిక నియోజకవర్గానికి కొండాపూర్ గ్రామాన్ని గుల్లకోట, ఎంపిటిసి స్థానానికి చర్లపల్లిని, ఎండపల్లి, రాజారంపల్లి ఎంపిటిసి స్థానాలను వేరువేరుగా నెలాకొల్పారు. కొత్తపేట ఎంపిటిసి స్థానానికి పడకల్ గ్రామాన్ని కలిపి పాతగూడుర్ ఎంపిటిసి స్థానానికి సూరారం గ్రామాన్ని, గుడిసెలపేట ఎంపిటిసి స్థానానికి శానబండ గ్రామాన్ని కలుపుతూ, ముంజంపల్లి ఎంపిటిసి స్థానానికి మారేడుపల్లి, ఉండడ గ్రామాల్ని కలుపుతూ ఎంపిటిసి స్థానాలుగా నెలాకొల్పారు. అంబారీపేట ఎంపిటిసి స్థానానికి 4039 జనాభాతో 3632 ఓటర్లు ఉన్నారు. గుల్లకోట ఎంపిటిసి స్థానానికి 5097 జనాభాతో 3632 ఓటర్లు ఉన్నారు. ఎండపల్లి ఎంపిటిసి స్థానానికి 4122 జనాభా 3193 ఓటర్లు ఉన్నారు. రాజారాంపల్లి ఎంపిటిసి స్థానానికి 1961 జనాభా, కొత్తపేట కి 3688 జనాభా,3173 ఓటర్లు , పాతగూడుర్ ఎంపిటిసి స్థానానికి 3282 జనాభా, 2712 ఓటర్లు, గొడిసేలపేట ఎంపిటిసి స్థానానికి 2788 జనాభాతో 2395 ఓటర్లు, ముంజంపల్లి ఎంపిటిసి స్థానానికి 3496 జనాభా 2916 ఓటర్లుగా ఉన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం** :మండల కేంద్రంలోని కస్తుర్బా పాఠశాలలో బేటి బచావో బేటి పడావో 45 రోజుల కార్యక్రమంలో భాగంగా దశాబ్ది ఉత్సవాలను డిస్ట్రిక్ట్ చిల్లన్ ప్రొటెక్షన్ ఆఫీసర్,మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి మౌనిక ఆర్థిక అక్ష రాస్యత నిపుణురాలు శైలజ చైల్డ్ లైన్స్ సిబ్బంది శైలజ పద్మావతి కస్తూర్బా పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు మంచి భవిష్యత్తును మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలి అని విద్యార్థులను క్రమశిక్షణ నేర్పాలని తెలియజేశారు.అలాగే విద్యార్థులు కూడా క్రమశిక్షణతో శ్రద్ధతో చదవాలని ఉపాధ్యాయులు చెప్పినట్లుగా నడుచుకొని తమ జీవిత లక్ష్యం వైపు ఎదగాలని అందరూ మంచిగా చదవాలని ఎదగాలని తెలియజేశారు.అలాగే చదువు ప్రాముఖ్యత బాలికల సాధికారిక చైల్డ్ లైన్ సర్వీసెస్ లింగ సమానత్వం బాల్య వివహాల నిర్మూలన చట్టం 2006 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్లు 100,10,980,181,1930 రుతుక్రమ ఆరోగ్య పరిశుభ్రత పౌష్టికాహారం గురించి సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రధానోపాధ్యాయులు అనసూయ,ఇబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## చెత్త , ప్లాస్టిక్ రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** చెత్త మరియు ప్లాస్టిక్ రహిత పెద్ద పెల్లి గా పెద్దపల్లి పట్టణాన్ని తీర్చిదిద్దామని పెద్ద పెల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు.స్వచ్ఛత హీ సేవ 202425 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది తో కలిసి పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) పై స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు .ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని చెత్త మరియు ప్లాస్టిక్ రహిత పెద్దపల్లి గా తీర్చిదిద్దడానికి పెద్దపల్లి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఇంట్లో ప్రతిరోజు వెళ్లే చెత్త తడి పొడి చెత్తగా వేరుచేసి మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని, పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై సాయంత్రం వేళ వచ్చే సందర్శకులు అలాగే పట్టణ ప్రజలు ఇంట్లో నుండి పూజ సామాన్లు,ప్లాస్టిక్ కవర్లు తీసుకువచ్చి చెరువులో వేయడం జరుగుతుందని దయచేసి అలా వేయకుండా మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ లో వేయాలని , పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే క్రమంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు ఇంత చక్కటి కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందికి వార్డ్ ఆఫీసర్లకు మరియు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఆర్‌ఓలు, ఎఆర్ఒలు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఎలాంటి ఆక్షేపణలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జెడ్పి డిప్యూటీసిఇఒమచ్చ గీత, మాస్టర్ ట్రైనర్లు ఆర్‌ఒలు, సహాయ ఆర్ఒలు, ఎంపిడిఒ పాల్గొన్నారు.

## వైభవంగా ముక్తేశ్వర స్వామి కళ్యాణం



**ప్రజాపక్షం/గొల్లపల్లి** : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో శ్రీ శుభానంద మాత సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి సప్తమ (ఏడు ) వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అద్వర్యంలో స్వామివారి ఆలయంలో మాఘశుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని శివ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయత్పూర్వం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,గణపతి పూజ,అంకురార్పణం ,ఏకవింశతి ప్రధాన కలశ స్థాపన మొదలగు కార్యక్రమాలు వేదపండితులు వేద విద్యా సామ్రాట్ ,జ్యోతిష్య రత్న బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యులు ,కోరుకంటి నరేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు .భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు .అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దావు తిరుపతి, చింతపండు తిరుపతి , బలిజపెల్లి తిరుపతి, ఉప్పు రాజేష్ ,స్వామివారి భక్తులు మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లయన్స్‌క్లబ్ ఆఫ్‌కు 18అవార్డులు

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో మంగళవారం రాత్రి జరిగిన నేత్ర రీజినల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ బృందం 300కు పైగా సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను 18 అవార్డులు లభించాయని లయన్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ కొడాలి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా నాగేశ్వర రావు, ఉత్తమ కార్యదర్శిగా ఉమేష్ షిండే, కోశాధికారిగా సురేందర్ చౌదరి లు అవార్డులు అందుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ అవార్డులు పొందినందుకు గాను పీడీజీ లు బసవేశ్వర్ రావు, లయన్ లక్ష్మి , లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ నర్సింహారెడ్డిలు అభినందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు కొనసాగాలని కోరారు. ముమ్మందు ఇదే సేవాభావంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక అవార్డులను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉమేష్ షిండే, నరసింహా రెడ్డి, ప్రతాప్ గుప్తా, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/బోధన్:**శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సంపూర్ణంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ విస్తరణలో 50లక్షలకు పై చిలుకు ఉన్న లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం బోధన్ మండల అధ్యక్షుడు జాదవ్ ప్రవీణ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లంబడాల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల అభివృద్ధి కోసం సంస్కృతి సంప్రదాయాల కోసం అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని, అలాంటి గొప్ప చరిత్ర కలిగిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తించి ప్రభుతివం తక్షణమే జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లంబాడాలు మాట్లాడే బోరుబలి భాషను భారత రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తండాలను ఏర్పాటు చేశారని, ఆ ప్రత్యేక గ్రామ పంచాయతీల అభివృద్ధి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# లోకల్ బాడీ ఎన్నికల దృష్ట్యా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః**జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన లోకల్ బాడీ ఎం.పి.టీసీ ,జెడ్పిటీసీ ఎలక్షన్స్ రివ్యూ నందు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల యస్.హెచ్. ఓలు ప్రత్యేక ప్లాన్ ఆప్ యాక్షన్ తయారు చేసుకోవాలని ,,ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్ ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ రోజు ఏలాంటి సమస్యలు తెలెత్తకుండా ఉండవలసిన కనీస వసతులను చూసుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు ,మద్యం, క్రికెట్ కిట్ల పంపిణి ,ఇతర ములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి ఇతరుల మనోభావాలు, దెబ్బతినే విదంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై వాట్సప్ గ్రూప్ లలో పార్వర్డ్ మెసెజ్ పెట్టిన గ్రూప్ ఆడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందిని ఉద్ధేశించి మాట్లాడుతూ అధికారులు సిబ్బంది జిల్లా ప్రజలతో సత్ సంబందాలు కలిగి ఏలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది 24X7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ జిల్లా కేంద్రం నుండి ఏలాంటి సమాచారని అడిగిన త్వరతగతిన స్పందించాలన్నారు.

# చిమ్నాపూర్ కట్టమైసమ్మ ఆలయంలో ఘనంగా పూజలు

## స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/ కంది** ః చిమ్నాపూర్ కట్టమైసమ్మ ఆలయంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ,అందరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు ముదిరాజ్ సంఘ నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఎమ్మెల్యే అందరికి ఆప్యాయంగా పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ కృష్ణగౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ ,మనోహర్ గౌడ్, మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం

## డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆపీసర్ శ్రీదర్ రావు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవి శాఖ రాజంపేట కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలి యజేస్తూ లో అధికారులు ఆడపిల్లలను చదివించాలి ,రక్షించాలి ,ఎదగనివ్వాలి, బ్రతకనివ్వాలని కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆపీసర్ శ్రీదర్ రావు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందెల ప్రొత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడివిఒ చంద్రకళ ,జిల్లా మహిళ సాదికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, అడవి శాఖ, అధికారులు ,విమల విశాల తదితరులు పాల్గొన్నారు.

# అత్యచారం కేసులో నిందితునికి 3 సంవత్సరాల శిక్ష

## సిబ్బందిని అభినందించిన ఎస్పి చెన్నూరిరూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో నిందితునికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,రూ 5వేల జరిమాన విధించినట్లు ఎస్పి చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్బంగా నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను సిబ్బందిని అభినందించి న్యాయ స్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరాలు చేయడానికి వెనకడుగు వేస్తారన్నారు. వివరాల్లోకి వెళ్లితే నేరం సంఖ్య 22/ 2021 సెక్షన్ 354డి ఐపిసి సెక్షన్ 11 ,12 ఆప్ పోక్సో యాక్ట్ కోహిర్ పోలీసు స్టేషన్ పిర్యాదిరాలు కోహిర్ మండలం మనియార్ పల్లి గ్రామ నివాసితురాలు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తుంది. తేది 01–02–2021 నాడు వ్యవసాయ పనులకై బయటకు వెళ్లగా తన కూతురు (17) సంవత్సరాలు ఇంట్లో ఒక్కతే ఉందని గమనించిన పక్కింటి వ్యక్తి నిందితుడు బేగరి అంజనేయులు 2 గంటల సమయంలో ఇంటికి వ చ్చి తన కూతురు చేయి పట్టి లాగి అత్యాచార ప్రయత్నం చేశాడని తన కూతురు గట్టిగా అరవడంతో పారిపోయాడని ఎవరైనా చెపితే పోటోలు సోషల్ మీడియా పెడతానని భయబ్రాంతులకు గురిచేశాడని తన కూతురిను దురుద్దేశ్యంతో అత్యాచార ప్రయత్నం చేశాడని కోహిర్ పోలీసు స్టేషన్ నందు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన అప్పటి ఎస్‌హెచ్ఓ చెల్లా రాజశేఖర్ ఎస్ఐ ఇన్వెస్టేగేషన్ అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేయగా కేసు పూర్వపరాలను విన్న సెషన్స్ పోక్సో జడ్జీ కె. జయంతి నిందుదనికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5వేల రూపాయల జరిమాన విదిస్తూ తీర్పు నిచ్చారు. నిందితుని వివరాలు బేగరి అంజనేయులు తండ్రి ప్రభు (19) వృత్తి ప్రైవేటు ఉద్యోగి కోట్ మర్పల్లి గ్రామం మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా నిందితునికి శిక్షపడేలా ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.నూర్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ అధికారి చెల్లా రాజశేఖర్, ప్రస్తుత ఎస్ఐ జి సతీష్, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య కోర్ట్ డ్యూటీ హెడ్ కానిస్టేబుల్స్ చంద్రశేఖర్ వెంకటేశ్వర్, శంకర్ కోర్టు లైజినింగ్ అధికారి కె. సత్యనారాయణ ఎస్ఐ ఎస్పీ అబినందించారు.

# జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపై నేడు సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/ కొండాపూర్** : జడ్పీటీసీ ,ఎంపిటీసీ ఎన్నికలపై ఈ రోజు (గురువారం) సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు కొండాపూర్ ఎంపిడిఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు జడ్పిటీసి, ఎంపిటీసి ఎన్నికల నిర్వహణపై గురువారం ఉదయం 11 గంటలకు కొండాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిచబడుతుందని కొండాపూర్ ఎంపిడివో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పొలింగ్ స్టేషన్ల అవగాహన ,విధి విదానాలపై అన్ని పార్టీల అద్యక్షులు ,ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కబ్జా భూమిని పరిశీలించిన ఎమ్ఆర్ఒ పర్వీన్‌షేక్



**ప్రజాపక్షం/ హత్నూర** : మండలంలో కబ్జాకు గురువుతున్న ప్రభుత్వ భూమి అంటూ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది. స్థానిక రెవెన్యూ అధికారులు సదరు భూమి వద్దకు చేరుకుని పరిశీలించారు. తహసీల్దార్ ఫర్వీన్ షేక్ ,ఆర్ శ్రీనివాస్ పంచాయతీ సెక్రటరీ స్వప్న . అట్టి భూమిని సందర్శించారు కబ్జాకు గురువుతున్న భూమిని స్వాదీనం చేసుకుని అందులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ఫర్వీన్ షేక్, ఆర్ఐ శ్రీనివాస్‌ను ఆదేశించారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాకు దిగుతున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరీత్య కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిక చేశారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**ప్రజాపక్షం/ హత్నూర** : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బిఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ అన్నారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో బుదవారం వారు విలేకరుతో మాట్లాడారు రిజర్వేషన్ కేటాయింపుల బిసీలు ఎన్నో యేళ్లుగా అన్యాయానికి గురువతున్నారని వారన్నారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కొంత మంది రాజకీయ నాయకులు బిసీలను సామాజికంగా,ఆర్థికంగా రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరందాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలంలోని ఎడపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.వివరాలిలా ఉన్నాయి.బుధవారం భుపాలపల్లి గ్రామానికి చెందిన రాకేష్,లక్ష్మి ప్రసాద్,ప్రేమ్లు మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ దర్శనానికి వచ్చి కాళేశ్వర ముక్తీశ్వరున్ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఎడపల్లి గ్రామ సమీపంలో సుక లారీ ఢీ కోట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు.అదేసమయంలో అటువైపుగా వస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందం వెంటనే స్పందించి 108 వాహనంలో మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుల కాళ్లు విరగడంతో వైద్యులు చికిత్స అందించి మెరుగైన చికిత్సకై వరంగల్ లోని ఎంజిఎంకు తరలించారు.

# ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాదురి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి** ః త్వరలో జరగనున్న ఎంపిటీసీ జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జిల్లాలోని జడ్పీటీసీ ఎంపిటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితువు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియా శీలక పాత్ర పోషించాల్సిన ఉంటుందన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిబందనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్దదతో పనిచేయాలన్నారు. ఎన్నికల నిబందనలపై పూర్తి అవగాహన కలిగి వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేఫథ్యంలో నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ స్క్రూటీని ఉపసంహరణ ,గుర్తుల కేటాయింపు పోలింగ్ కౌటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అదికారులు అత్యంత జాగ్రత్తగా పూర్తి స్థాయిలో భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని ఎన్నికలు పూర్తిగా నిబందనలకు అనుగుణంగా నిర్వహించి పోలింగ్ ,కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్పిసీఈఓ స్వప్న అదనపు డిఆర్‌డిఓ బాలరాజు జిల్లాలోని ఎంపిడిఓలు సంబందిత ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# గోదావరికి వైభవంగా మాఘ పౌర్ణమి హారతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం క్షేత్రంలో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో భాగంగా బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా గోదావరి హారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి ప్రదోషకాల సమయంలో మంగళవాయిద్యాలతో బయలు దేరి త్రివేణి సంగమ తీరానికి చేరుకున్న ఆలయ అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మద్య గోదావరి తీరం వద్ద విశేష పూజలు ఆచరించి గోదావరికి హారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శనిగల మహేష్, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.